**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

పేరు కన్న మిన్న పెద్దసంపదలేదు
సంతసంబుకన్న స్వర్గమేది
పేరు,సంతసంబు పేర్మిన గొప్పవి
జీవితమున మనకు చిత్రగింపు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు, కవి



# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 350 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 14-04-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


## తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

- వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు
- ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడత ప్రక్రియ
- అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి




హైదరాబాద్,
రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది.

-మిగతా 2 లో

## మహిళా రిజర్వేషన్లతో
# పునర్విభజన లింక్

### ఇందులో బీజేపీ రాజకీయ కుట్ర దాగి ఉంది

- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,
మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.


-మిగతా 2 లో

**పునర్విభజనను రాజకీయపావుగా వాడుకుంటున్న మోడీ**




## టేబుల్ టాపర్‌ను వణికించిన సన్‌రైజర్స్

- ఉప్పల్‌లో కుప్పకూలిన రాజస్థాన్ రాయల్స్.
- రాజస్థాన్‌కు ఈ సీజన్‌లో తొలి ఓటమి రుచి చూపించిన సన్‌రైజర్స్.
- ఒకే ఓవర్లో మూడు వికెట్లతో చరిత్ర సృష్టించిన ప్రఫుల్ హింగే
- నిలబడ్డ జడ్డూ, ఫెరీరా.. కానీ దక్కని ఫలితం
- 57 పరుగుల తేడాతో హైదరాబాద్ ఘనవిజయం.




న్యూఢిల్లీ
పంతొమ్మిదో సీజన్‌లో వరస ఓటములకు సన్‌రైజర్స్ హైదరాబాద్ గుడ్ బై చెప్పేసింది. సొంత గడ్డపై అదరగొట్టిన ఆరెంజ్ ఆర్మీ టేబుల్ టాపర్ రాజస్థాన్ రాయల్స్ ను చిత్తుగా ఓడించింది. ఇషాన్ కిషన్(91) బ్యాటుతో విధ్వంసం సృష్టిస్తే.. కుర్ర పేసర్లు ప్రఫుల్ హింగే(4-34), షకీబ్ హుస్సేన్(4-24)లు రాజస్థాన్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. ప్రఫుల్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో టాపార్డర్‌ను కూల్చగా.. టెయిలెండర్లను హుస్సేన్ మడతపెట్టేశాడు. అంతే.. సన్‌రైజర్స్ జట్టు ఉప్పల్ మైదానంలో సగర్వంగా, సంబురంగా గెలుపు తోవ తొక్కింది.ఐపీఎల్‌లో బ్యాటర్లనే నమ్ముకొనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఈసారి బౌలర్లు గెలిపించారు. ఈ సీజన్‌లో ఓడిన మూడు మ్యాచుల్లో బౌలర్లే విలన్లు.. కాగా ఉప్పల్ స్టేడియంలో మాత్రం పోటీపడి వికెట్లు తీసి రాజస్థాన్ రాయల్స్‌కు తొలి ఓటమి రుచి చూపించారు. 217 పరుగుల ఛేదనలో తొలి ఓవర్లోనే ప్రఫుల్ హింగే (4-34) మూడు వికెట్లతో చరిత్ర సృష్టించాడు. మొదటి బంతికే వైభవ్ సూర్యవంశీ(0)ని బోల్తా కొట్టించాడీ కుర్రాడు. పెద్ద షాట్ ఆడాలనుకున్న వైభవ్ బంతిని వికెట్ల వెనకాల గాల్లోకి లేపగా..

-మిగతా 2 లో

## నేడు బీహార్ సీఎం ఎన్నిక..

- బీజేపీ నుంచి తొలి ముఖ్యమంత్రి!



పాట్నా
బీహార్‌కు తమ పార్టీ నుంచి మొదటి ముఖ్యమంత్రి ఎవరవుతారనేది మంగళవారం తేలనుందని ఆ రాష్ట్ర బీజేపీ నాయకులు సోమవారం తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇందుకోసం కేంద్ర పరిశీలకుడిగా వస్తారని.. ఆయనే ముఖ్యమంత్రి ఎవరో వెల్లడిస్తారని వారు చెప్పారు. మంగళవారం చివరి క్యాబినెట్

-మిగతా 2 లో

## నన్ను ఓడించేందుకు కేంద్రం, 19 రాష్ట్రాలు ఏకం

- సీఎం మమతా బెనర్జీ



2

## రాష్ట్రం నిప్పుల కొలిమి..

- అన్ని జిల్లాల్లోనూ 41 డిగ్రీలకు పైగా
- వచ్చే మూడ్రోజులు మరింత ఎండలు
- అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- 19 నుంచి 45 డిగ్రీలు దాటే అవకాశం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక




2

## హెర్ముజ్ దిగ్బంధం..

### ఇరాన్ రేవులకు నౌకల రాకపోకలు బంద్

- అమల్లోకి ట్రంప్ ఆదేశాలు
- భారీగా బలగాలను మోహరించిన నౌకాదళం
- మా జోలికొస్తే పర్షియన్ గల్ఫ్‌లోని ఏ ఓడరేవూ సురక్షితంగా ఉండదు
- యూఎస్‌కు ఇరాన్ వార్నింగ్





టెహ్రాన్, ఏప్రిల్ 13
ఇరాన్‌తో కీలక చర్చలు ఎటువంటి పురోగతి లేకుండా విఫలమైన తర్వాత వ్యూహాత్మకంగా కీలకమైన హెర్ముజ్ జలసంధి ద్వారా ఇరాన్ ఓడరేవులను కలిపే సముద్రమార్గాన్ని అమెరికా నౌకాదళం దిగ్బంధించడం ప్రారంభిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం చేసిన ప్రకటన అమలులోకి వచ్చింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇరాన్ ఓడ రేవుల్లోకి రాకపోకలు సాగించే నౌకలను లక్ష్యంగా చేసుకుని

-మిగతా 2 లో

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

- పార్లమెంట్ చర్చలో ఎంపీలు ఎవరైనా మాట్లాడవచ్చు
- రేవంత్ ఎక్స్ పోస్ట్‌పై కిషన్ రెడ్డి అభ్యంతరం



హైదరాబాద్
మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని

-మిగతా 2 లో



## ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

- ఇజ్రాయెల్ సైన్యం సన్నాహాలు
- పునరాలోచనలో ట్రంప్

న్యూఢిల్లీ,
అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమైన దరిమిలా ఇరాన్‌పై మళ్లీ యుద్ధానికి ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) సిద్ధమవుతున్నట్లు మూడు ప్రధాన హిబ్రూ టీవీలు సోమవారం వెల్లడించాయి. ఈ సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా ఇజ్రాయెల్ రక్షణ అధికారులు లీక్ చేసినట్లు తెలుస్తున్నది. రెండు వారాల కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన వారం లోపలే ఈ పరిణామం చోటుచేసుకుంటున్నది. పశ్చిమాసియాలో యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఉద్దేశించి పాకిస్థాన్ మధ్యవర్తిత్వంలో ఇస్లామాబాద్‌లో 21 గంటలపాటు జరిగిన శాంతి చర్చలు విఫలమైన తర్వాత 48 గంటల్లోనే మళ్లీ ఇరాన్‌తో తలపడేందుకు ఐడీఎఫ్ సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి.ఇరాన్‌తో మళ్లీ యుద్ధాన్ని పునరుద్ధరించేందుకు సన్నాహాలు చేపట్టాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్

-మిగతా 2 లో

## భూ పరిపాలనకు కొత్త దిక్సూచి
# భూభారతి

### చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి

- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- పాతసర్వే పద్ధతులకు స్వస్తి
- రోవర్లతో సర్వే ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**3.80లక్షల మందికి పాస్‌బుక్‌ల జారీ**



హైదరాబాద్
ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో

-మిగతా 2 లో



## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

- వికలాంగులకు ట్రై సైకిళ్లు
- మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ
- ఫోన్‌ల కొనుగోళ్లలో అక్రమాలు లేవన్న తుమ్మల

ఖమ్మం
సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. '

-మిగతా 2 లో

## తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

మొదటి తరువాయి

సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

## టేబుల్ టాపర్‌ను వణికించిన సన్‌రైజర్స్

మొదటి తరువాయి

వికెట్ కీపర్ సలీల్ అరోరా ఒడుపుగా అందుకున్నాడు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే ధ్రువ్ జరెల్(0)ను బౌల్డ్ చేశాడీ పేసర్.అంతేనా.. అరంగేట్రం మ్యాచ్ ఆడుతున్న ప్రిటోరియస్(0)ను ఔట్ చేసి రాజస్థాన్‌ను గట్టి దెబ్బ కొట్టాడు ప్రఫుల్. ఆ తర్వాతి ఓవర్లో యశస్వీ జైస్వాల్(1)ను షకీబ్ హుస్సేన్ ఔట్ చేయడంతో 2 పరుగులకే రాజస్థాన్ నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. ఇక ఆ జట్టు చిత్తుగా ఓడడం ఖాయమనుకున్న వేళ రవీంద్ర జడేజా(48), డొనొవాన్ ఫెరీరా(69) క్రీజులో పాతుకుపోయారు. సన్‌రైజర్స్ బౌలర్లను విసిగిస్తూ.. సింగిల్స్, డబుల్స్ దొంగిలించారు. కాస్త కుదురుకున్నాక గేర్ మార్చిన ఫెరీరా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని ఎట్టకేలకు ఫెరీరాను బౌల్డ్ చేసి విడదీశాడు హుస్సేన్. కాసేపటికే మలింగ ఓవర్లో జడ్డూ వెనుదిరిగాడు. మరోసారి బంతి అందుకున్న హుస్సేన్ రెండు వికెట్లు తీసినా.. ఆఖర్లో తుషార్ దేశ్‌పాండే(25) సిక్సర్లతో హోరెత్తించాడు. కానీ, మలింగ ఓవర్లో షాట్ గురి తప్పగా ఇషాన్ చేతికి చిక్కాడు. దాంతో.. రాజస్థాన్ 159కి కుప్పకూలగా 57 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపొందింది.

## నేడు బీహార్ సీఎం ఎన్నిక..

మొదటి తరువాయి

సమావేశం తర్వాత నితీశ్ తన పదవికి రాజీనామా చేస్తారని ప్రచారం జరుగుతున్నది.దీంతో బుధవారం కొత్త సీఎం ప్రమాణ స్వీకారం ఉండొచ్చని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. శివరాజ్ సమక్షంలో తమ ఎమ్మెల్యేలు శాసనసభా పక్ష నాయకుడిని ఎన్నుకుంటారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సరయోగి మీడియాకు తెలిపారు. బీసీ లేదా దళితుడు బీజేపీ నుంచి సీఎం అవుతారని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తున్నది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు.

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

మొదటి తరువాయి

కాంగ్రెస్‌ని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. అంబేడ్కర్ చెప్పిన మహిళల రిజర్వేషన్ల గురించి ఎందుకు పట్టించుకో లేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 70 కోట్ల మంది మహిళల గౌరవాన్ని పెంచాలని.. వారికి హక్కులు కల్పించాలని రిజర్వేషన్లు తీసుకువస్తున్నామని చెప్పారు. తాము దక్షిణాదిలోనే ఉన్నామని.. ఎవరికీ అన్యాయం జరగకుండా మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే డీలిమిటేషన్ చేయాల్సిందేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు మహిళా రిజర్వేషన్లకు సహకరించాలని కోరారు. పూర్తిస్థాయి సెన్సెస్ రావాలంటే రెండు సంవత్సరాల సమయం పడుతుందని.. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడవద్దని హితవు పలికారు. వారానికి ఒకసారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్తున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక కార్పొరేషన్ పదవి ఇవ్వాలన్న ఢిల్లీకి కట్టలు మోయాలని విమర్శించారు. బీజేపీ విధానం అది కాదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇరాన్‌పై మళ్లీ యుద్ధం..

మొదటి తరువాయి

ఎయాల్ జమీర్ సైన్యాన్ని ఆదేశించినట్లు వైనెట్ న్యూస్ సైట్ ఆదివారం పేర్కొన్నది. ఇరాన్ నుంచి కూడా ఆకస్మిక దాడులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు సంసిద్ధంగా ఉండాలని కూడా జమీర్ సైన్యాన్ని ఆదేశించినట్లు చానెల్ న్యూస్ వెల్లడించింది. ఇలా ఉండగా హొర్ముజ్ జలసంధి దిగ్బంధంతోపాటు ఇరాన్‌పై పరిమిత సైనిక దాడులు పునరుద్ధరించే విషయాన్ని తన సలహాదారులు పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. యుద్ధాల పట్ల అసంతృప్తిగా ఉన్న ట్రంప్ ఇరాన్‌పై పూర్తి స్థాయి యుద్ధాన్ని తిరిగి ప్రారంభించే అవకాశం చాలా తక్కువని అమెరికన్ అధికారులను ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ ఆదివారం పేర్కొన్నది.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు

మొదటి తరువాయి

అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్


మొదటి తరువాయి

. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మంత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోందన్నారు.

## హొర్ముజ్ దిగ్బంధం..

మొదటి తరువాయి

సోమవారం ఉదయం 10 గంటలకు(ఈఎస్ కాలమానం ప్రకారం) భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7.30 గంటలకు) ఈ దిగ్బంధం అమల్లోకి వచ్చింది. ఈ విషయాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తెలిపింది. అరేబియా గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌సహా ఇరాన్ ఓడరేవులు, తీర ప్రాంతాలను ఉపయోగించే అన్ని దేశాల నౌకలపైన నిష్పాక్షికంగా ఈ చర్యను అమలు చేస్తున్నట్లు సెంట్‌కామ్ తెలిపింది. అయితే అమెరికా సైన్యం జలసంధిని పూర్తిగా మూసివేయలేదు. ఇరానేతర ఓడరేవులకు రాకపోకలు సాగించే నౌకల నౌకాయాన స్వేచ్ఛ కొనసాగుతుందని పేర్కొన్నది. ప్రపంచ నౌకా రవాణా మార్గాలకు పూర్తిగా అంతరాయం కలిగించకుండా, ఇరాన్‌ను ఏకాకిని చేయడమే లక్ష్యంగా ఇది ఒక క్రమబద్ధమైన విధానాన్ని అనుసరిస్తోందని సెంట్‌కామ్ సూచించింది. ఇరాన్ ఓడరేవుల్లోకి రాకపోకలు సాగించే అన్ని నౌకలకు ఈ దిగ్బంధం వర్తిస్తుందని సెంట్‌కామ్ తెలిపింది. తమ ఆదేశాలను ఉల్లంఘించిన నౌకలను అడ్డుకోవడం లేదా స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని స్పష్టంచేసింది.



**ట్రంప్ తీవ్ర హెచ్చరికలు**

ఇరాన్‌కు చట్టవిరుద్ధమైన సుంకాలు చెల్లించే ఏ నౌక అయినా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ నౌకాదళానికి చెందిన 158 నౌకలు పూర్తిగా నాశనమై సముద్ర గర్భంలో కూరుకుపోయాయని, తాము దెబ్బతీయనవి వారి వద్ద ఉన్న ఫాస్ట్ అటాక్ షిప్స్ అని పిలుచుకునే కొద్ది సంఖ్యలోని నౌకలు మాత్రమేనని ట్రంప్ పేర్కొన్నారు. తాము వాటిని పెద్ద ముప్పుగా పరిగణించడం లేదని, అయితే ఈ నౌకలలో ఏవైనా తమ దిగ్బంధనానికి సమీపంలోకి వస్తే సముద్రంలో పడవల్లోని డ్రగ్స్ వ్యాపారులపై తాము ఉపయోగించే అదే విధ్వంసక పద్ధతిని ఉపయోగించి వాటిని తక్షణమే నిర్మూలిస్తామని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా లేదా వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకునే ఇరాన్ బలగాలపై తీవ్ర ప్రతీకారం తీర్చుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. మాపై గాని, శాంతియుత నౌకలపై గాని కాల్పులు జరిపే ఏ ఇరానీయుడినైనా తునాతునకలు చేస్తాం అని ట్రంప్ పేర్కొన్నారు.

**మీరు పోరాడితే.. మేమూ పోరాడుతాం..**

ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ వేగంగా స్పందించింది. హొర్ముజ్ జలసంధి సమీపంలో ఏ విదేశీ సైనిక ఉనికి అయినా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లుగానే పరిగణిస్తామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) హెచ్చరించింది. ఇరాన్ రేవులు, తీర ప్రాంతాలపై సోమవారం నుంచి దిగ్బంధం అమలు చేస్తామని అమెరికా ప్రకటించిన నేపథ్యంలో తమ రేవులకు ముప్పు వాటిల్లిన పక్షంలో పర్షియన్ గల్ఫ్ లేదా ఒమన్ సముద్రంలోని ఏ ఓడరేవు కూడా సురక్షితంగా ఉండబోదని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. ప్రాంతీయ సముద్ర భద్రతను అందరూ పంచుకోవాలి. పర్షియన్ గల్ఫ్, ఒమన్ సముద్రంలో భద్రత అందరి కోసం లేదా ఎవరి కోసం కాదు. ఈ ప్రాంతంలోని ఏ ఓడరేవు కూడా సురక్షితంగా ఉండదు అని ప్రకటించింది.


## భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

మొదటి తరువాయి

భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం. తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం.

## రాష్ట్రం నిప్పుల కొలిమి..

**-అన్ని జిల్లాల్లోనూ 41 డిగ్రీలకు పైగా**
**-వచ్చే మూడ్రోజులు మరింత ఎండలు**
**-అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**
**-19 నుంచి 45 డిగ్రీలు దాటే అవకాశం**
**-హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక**




**హైదరాబాద్,**

ఎండల తీవ్రతతో రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. పెరిగిన ఎండలతోపాటు వడగాలులు, ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత మూడ్రోజులుగా ఎండలకు భయపడి బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. దీంతో మధ్యాహ్న సమయాల్లో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో దాదాపు 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసినట్టు తెలిపింది.

## నన్ను ఓడించేందుకు కేంద్రం, 19 రాష్ట్రాలు ఏకం

**కోల్‌కతా**



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్, విపక్ష బీజేపీ మధ్య పోటీ నువ్వానేనా అన్నట్టుగా సాగుతున్నది. తాజాగా సీఎం మమతా బెనర్జీ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. తనను ఓడించడానికి కేంద్రం, 19 రాష్ట్రాలు ఏకమయ్యాయని అన్నారు.సామాన్య ప్రజల కోసం తాను ఒంటిచేత్తో పోరాడుతున్నానని పేర్కొన్నారు. సోమవారం బీర్భుమ్ జిల్లాలో సురి ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడుతూ, ఢిల్లీ నుంచి బలగాలను దింపినంత మాత్రాన, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ గెలువలేదని ఆమె అన్నారు. తమ పార్టీ 226 స్థానాలకు మించి గెలుచుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ శిల్పి డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్

అంబేద్కర్ తల్లిదండ్రులు బీమా భాయ్, తండ్రి రాంజీసక్ పాల్. వీరిది మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా. రాంజీసక్ పాల్ మధ్యప్రదేశ్ లో ఉద్యోగం చేశాడు. అక్కడ "మౌ" అనే గ్రామంలో పద్నాలుగవ సంతానంగా అంబేద్కర్ జన్మించాడు. అంబేద్కర్ చిన్నప్పటినుండి పఠనాభిలాషి, ఆలోచనాపరుడు. ఎవరేమన్నా ఎదిరించే ధైర్య సాహసాలు కలవాడు. చదువుకోవడానికి బడికి వెళ్తే దూరంగా కూర్చోబెట్టారు.. మంచినీళ్ల కోసం బావి దగ్గరికి వెళ్తే ముట్టరాదన్నారు. ప్రయాణం కోసం బండి ఎక్కితే మధ్యలో దించి అవమానించారు. అయినా ఒడిదుడుకులన్నీ ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందడిగేసి . అనేక అవమానాలు ఎదుర్కొంటూనే 1907 లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశాడు. మరాఠీ రచయిత కేలూస్కార్, గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను బహుమతిగా ఇచ్చి అంబేద్కర్ ను ఉన్నత విద్య చదివేందుకు ప్రోత్సహించాడు. ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని బోధించిన బౌద్ధం నుండే స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం అనే విలువైన మాటల్ని గ్రహించానని అంబేద్కర్ ప్రకటించాడు. ఈ అంశాలు ప్రతి ఒక్కరికి లభించిన నాడే



సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షించాడు. పుస్తక పఠనాన్ని లండన్ లైబ్రరీలోని గ్రంథాలెన్నింటినో చదివాడు. న్యాయవాద వృత్తిలో ప్రవేశించి ఒకవైపు పేదలందరికీ న్యాయం అందిస్తూనే మరోవైపు అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతి కోసం శ్రమించాడు. ముంబై లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా నామినేట్ అయి వివిధ సమావేశంలో కమిటీల్లో కీలకపాత్రను పోషించాడు. సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్ విద్యకు,అత్యంత ప్రాధాన్యత నిచ్చాడు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ రోజుల్లోనే కాంక్షించిన దార్శనికుడు అంబేద్కర్.తన వంటి వారందరికో సమన్యాయం దక్కాలని శ్రమించిన రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్. ఆయనలోని ఆత్మవిశ్వాసం,నిరా డంబరత, ప్రతిఘటనా చైతన్య, నిరంతర పఠనాభిలాషి,సునీషిత, పరిశీలన. తపన నేటి బాలబాలికలకు,అత్యంత అవసరం. ఆత్మగౌరవానికి ఎనలేని ప్రాధాన్యతమిచ్చిన అంబేద్కర్ గంభీరథ, సున్నితత్వం కలగలిగిన గొప్ప మానవతవాది.

దేవులపల్లి రమేశ్.
సిద్దిపేట, నంగునూర్
9963701294



# ప్రతి ఒక్కరు ప్రయాణం చేసేటప్పుడు హెల్మట్,సీట్ బెల్ట్ ధరించాలి

**ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తీదేడు గ్రామ సర్పంచ్**

**దేవరకొండ ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ).** ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లో హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని తీదేడు గ్రామ సర్పంచ్,గ్రామ భద్రత కమిటీ చైర్మన్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ భ్రదత కమిటీ నిర్వహణ, రోడ్డు భద్రత ప్రమాణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో రోడ్ల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య, యాదవ్,



వార్డు సభ్యులు మాదగోని కృష్ణ గౌడ్,సందె లక్ష్మయ్య,మర్ల యాదగిరి,గ్రామ పోలీస్ అధికారి విజయ్,టీచర్ శ్రీరాములు,ఆశావర్కర్ గంటెల భాగ్యమ్మ,ఆర్.యం.పి డాక్టర్ సందె శ్రీశైలం,గ్రామ పెద్దలు మర్రు రామారావు, తిరుమణి పాపయ్య,సిమర్ల శ్రీను యాదవ్,దాసరి ముత్తయ్య,రెడ్డి పరమేష్,ఇడమోని శ్రీను,వీరమల్ల వెంకటయ్య,వలమోని వెంకటయ్య,వలమోని యాదగిరి,శివర్ల రమేష్,శివర్ల రాములు,గుణమోని శ్రీను,పంబాల చెన్నయ్య,సందె దేవయ్య,శివర్ల నర్సింహా, బొడ్డు నర్సింహా,రాశిక మల్లయ్య, జక్కుల రాములు,వలమోని నర్సింహా,రాశిక రాములు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీరు సమస్య లేకుండా జాగ్రత్తలు

**ఎమ్మెల్యే బాలు నాయక్**

**డిండి, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డిండి మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామాల మౌలిక సదుపాయాలపై ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో తాగునీరు సరఫరా, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ ఆదాయం, బడ్జెట్‌కు అనుగుణంగా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. ఉపాధి హామీ పనులు ప్రారంభించని గ్రామాల్లో వెంటనే పనులు ప్రారంభించాలని సర్పంచులకు సూచించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ప్రమాద బీమా పథకం ద్వారా 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5



లక్షల బీమా రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, జూన్ 2 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పారు.ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇండ్లు శాంక్షన్ చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని అన్నారు. అనంతరం చెర్కుపల్లి



గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. 7 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేష్, తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే ఫిట్నెస్ పరీక్షలు

**పెద్దపల్లి, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రవాణా వాహనాలకు తప్పనిసరి చేసిన క్యూఆర్ రిఫ్లెక్టివ్ టేపుల నిబంధనకు మూడు నెలల గడువు పెంచినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు రాష్ట్ర లారీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షుడు బారీ. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా రంగాన్ని నమ్ముకుని వేల కుటుంబాలు జీవిస్తున్నాయని, అయితే



ఇటీవల ప్రభుత్వం వాహనాలకు క్యూఆర్ కోడ్ కలిగిన రిఫ్లెక్టివ్ టేపులు, రేర్ మార్కింగ్ ప్లేట్లను ఫిబ్రవరి 20 నుండి తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు.ఈ నిబంధనలకు నిరసనగా అన్ని జిల్లాల్లో లారీ అసోసియేషన్ చేపట్టిన ధర్నాలు, నిరసన కార్యక్రమాల తర్వాత ప్రభుత్వం మూడు నెలల గడువు పెంచిందని తెలిపారు. దీంతో ఈ కాలంలో పాత పద్ధతిలోనే ఫిట్నెస్ టెస్టులు నిర్వహిస్తారని చెప్పారు.ఈ సమావేశంలో సెక్రటరీ సోమిశెట్టి తిరుపతి, సభ్యులు సురేందర్, శ్రీనివాస్, వ్యాన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీడీపీఓ ఉదయ



**షాద్ నగర్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్‌నగర్ సాయిబాబా కాలనీలోని 3వ నెంబర్ అంగన్వాడీ కేంద్రాన్ని సీడీపీఓ ఉదయ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పిల్లల ఎత్తు, బరువు వివరాలను స్వయంగా పరిశీలించి రికార్డులతో సరిపోల్చారు. పిల్లల ఆరోగ్యం, పోషణపై ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. టీచర్ ప్రసన్న విధులకు సమయానికి హాజరై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఆహార నాణ్యతపై విచారణ జరిపి, గుడ్లు, బాలామృతం, రేషన్ సరఫరా సక్రమంగా జరుగుతున్నాయా అని పరిశీలించారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరాన్ని గుర్తించారు."అంగన్వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు పునాది. సిబ్బంది తమ విధులను కచ్చితంగా నిర్వర్తించాలి" అని సీడీపీఓ ఉదయ స్పష్టం చేశారు. స్థానికులు ఈ తనిఖీపై హర్షం వ్యక్తం చేశారు.

# మర్రిగూడలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు




**మర్రిగూడ, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మర్రిగూడ మండల కేంద్రంలో సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ అధ్యక్షతన రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మునగాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో కమిటీ ఏర్పాటు చేసి ప్రమాద హాట్‌స్పాట్‌ల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బషీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, వార్డ్ సభ్యులు కొండాపురం నరేష్, నల్ల చంద్రశేఖర్ గౌడ్, ఏఎన్ఎం అరుణ, అంగడి తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



**తలకొండపల్లి, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో సోమవారం అంగన్వాడీ భవన నిర్మాణానికి సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల కోసం సరైన సదుపాయాలతో నూతన అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.12 లక్షల నిధులు కేటాయించిందని తెలిపారు. శాశ్వత భవనాలు, మౌలిక వసతులు కల్పించడం ద్వారా పిల్లలకు మంచి సదుపాయాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి అంజనేయులు ముదిరాజ్, సెక్రటరీ రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ మణెమ్మ, మోహన్ రెడ్డి, యాదయ్య, జానయ్య, వార్డు సభ్యులు దొరుబాయి లాలమ్మ, జంగయ్య, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పావని, అంగన్వాడీ ఉపాధ్యాయులు పద్మ, లక్ష్మి దేవి, ఆయాలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆహ్వానం

**సూర్యాపేట, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు నేడు ఉదయం 9 గంటలకు సూర్యాపేటలోని ఖమ్మం క్రాస్ రోడ్ కూడలిలో అధికారికంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు, ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ తరపున షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఇన్‌చార్జ్ అధికారి ఒక ప్రకటనలో కోరారు.

## జనాభా లెక్కల విధుల్లో సీనియారిటీకి ప్రాధాన్యం ఇవ్వాలి



**మంచాల, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జనాభా లెక్కల సేకరణ విధుల్లో సీనియర్ ఉపాధ్యాయులను సూపర్వైజర్లుగా నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర మీడియా కన్వీనర్ సత్తారి రాజిరెడ్డి కోరారు. వచ్చేనెల 11వ తేదీ నుండి ప్రారంభమయ్యే లెక్కల సేకరణలో స్థానిక మండలంలో పనిచేసే ఉపాధ్యాయులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైతేనే ఇతర మండలాల ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. శిక్షణ తరగతులను ఏప్రిల్ 24 తర్వాత నిర్వహించాలని, ఫోన్ల కంటే ట్యాబ్లను ప్రభుత్వం సమకూర్చితే సేకరణ సులభమవుతుందని తెలిపారు. ఒక ఎన్యూమరేటర్‌కు 150 కుటుంబాల కంటే ఎక్కువ ఉండకూడదని మంచాల తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల శివకుమార్, కార్యదర్శి ధాత్తాత్రేయ పాల్గొన్నారు.


## లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కోసం ప్రజా పోరాటం



**షాద్‌నగర్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు ఆలస్యమవుతున్నందుకు ప్రజా సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితేనే రైతులకు సాగునీరు అందుతుందని, లేకపోతే తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీన ప్రత్యేక అధ్యయన బృందం రిజర్వాయర్ ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించనుంది. ఈ పర్యటనకు రైతులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. "ఇతర రిజర్వాయర్ల పనులు జరుగుతున్నా, లక్ష్మీదేవిపల్లిని మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు" అని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ మాజీ చైర్మన్ టీజీ శ్రీనివాస్, బుస జంగయ్య, వెంకటేష్ ముదిరాజ్, ఈశ్వర్, నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొని రిజర్వాయర్ సాధన కోసం ఏకమై పోరాడుదామని పిలుపునిచ్చారు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**- జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి**



**నల్లగొండ ,ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా.. సోమవారం నిర్వహించిన సాంఘిక శాస్త్ర పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లావ్యాప్తంగా 106 పరీక్షా కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు 19,698 మందికి గాను 19,661 మంది (99.84%) హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు 13 మందికి గాను 12 మంది (92.30%) పరీక్ష రాశారు. జిల్లా విద్యాశాఖాధికారి 06 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 45 కేంద్రాలను తనిఖీ చేశాయి.

## రోడ్డు భద్రత పోస్టర్లు, ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్




**నల్లగొండ ,ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లాలోని 5 జాతీయ రహదారులు, 2 రాష్ట్ర రహదారులపై ప్రమాదాల నివారణకు జిబ్రా క్రాసింగ్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పోస్టర్లు, ప్రచార రథాన్ని కలెక్టర్ ఆవిష్కరించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ - సమానత్వానికి మార్గదర్శి



ప్రపంచ మేధావి ,జ్ఞాన సూర్యుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు 1891 ఏప్రిల్ 14 న జన్మించారు. అంబేద్కర్ గారు కేవలం ఒక వ్యక్తి కాదు ,ఒక ఉద్యమం,ఒక ఆలోచన, ఒక మార్గదర్శక శక్తి.

భారతదేశ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే మహనీయులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఒకరు. ఆయన జీవితమే ఒక పోరాట పట్టిన ఆయన ఆలోచనలు సమాజ మార్పుకు మార్గదర్శకం అంబేద్కర్ గారు. సమాజంలో ఉన్న సాంఘిక, సామాజిక, ఆర్థిక అంతరాలు,అసమానతుల నిర్మూలన ,అజ్ఞానాన్ని తొలగించేందుకు జీవితాంతం కృషి చేశారు .

లిలివిద్యను ఒక ఆయుధంగా భావించి విద్య పొందండి సంఘటితమవ్వండి పోరాడండి అనే మహోపదేశాన్ని ఇచ్చారు.

అంబేద్కర్ అంటే అందరివాడు కొందరికి మాత్రం పరిమితం కారాదు అంబేద్కర్ గారిని కేవలం ఒక వర్గానికి, ఒక కులానికి ,లేదా ఒక సమాజానికి, మాత్రమే పరిమితం చేయడం సరైన విధానం కాదు. ఆయన ఆశయాలు మొత్తం మానవ సమాజానికి సంబంధించినది. సమానత్వం కొరకు పోరాడినారు. స్వేచ్ఛ కోసం నిలబడ్డారు న్యాయ కోసం జీవితాన్ని త్యాగం చేశారు .అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరునికి హక్కులు ఇచ్చింది .అందుకే ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికి సంబంధించినవి. అంబేద్కర్ అంటే అందరివాడు సమాజం మొత్తం కోసం జీవించిన మహనీయులు. “”అంబేద్కర్ ఆశయ సాధనలో నేటి యువత పాత్ర”” నేటి యువత సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలి అంబేద్కర్ గారి ఆశయాలను నిజం చేయడానికి యువత తీసుకోవాల్సిన ముఖ్యమైన బాధ్యతలు. యువత చదువును కేవలం ఉద్యోగం కోసం కాకుండా జ్ఞానం/విజ్ఞానం పొందాలి సమాజాన్ని మార్చే శక్తి విద్యలోనే ఉందని గ్రహించగలగాలి.

కులం, మతం ,లింగం ,అనే భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూడాలి. ఇదే వారి ప్రధాన ఆశయం యువత తమ సమాజం కోసం పనిచేయాలి .పేదలకు సహాయం చేయడం నైతిక విలువలతో కూడిన విద్యను ప్రోత్సహించాలి. రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలు తెలుసుకొని ఆచరిస్తూ అమలు చేస్తూ న్యాయం కోసం నిలబడే ధైర్యం కలిగి ఉండాలి. చెడు ఆచారాలను మూఢనమ్మకాలను అన్యాయాలను వివక్షతను అవినీతి వంటి అంశాల నిర్మూలన కొరకై యువత ముందుకు సాగాలి.

జ్ఞానం ఉంటే మార్పు సాధ్యమే ధైర్యం ఉంటే సమాజన్నీ మార్చవచ్చు,అంబేద్కర్ గారి ఆశయాలను మన నిజ జీవితంలో ఆచరిస్తూ ,అమలుపరుస్తూ, సమానత్వంతో ,కూడిన ఆరోగ్యవంతమైన నవ సమాజాన్ని నిర్మిద్దాం.

నీకోసం బ్రతికితే నీతోనే అంతరిస్తావు ప్రజల కోసం జీవిస్తే ప్రజల గుండెల్లో గొప్ప మహనీయుడుగా ,జ్ఞాన జ్యోతిగా, నిరంతరం వెలుగుతూ సమాజ మార్పుకు ఉపయోగపడతావు అని అంబేద్కర్ గారి ఆశయ సాధనలో .....

**కామేపల్లి లక్ష్మయ్య**
**ఎంఏ.యం.స్సీ.బిఈఎడ్.**
**సామాజిక విశ్లేషకులు.9542311846**



## అంబేద్కర్ జయంతికి ప్రభుత్వ విప్‌కు ఆహ్వానం



**ఎలిగేడు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలో మంగళవారం జరగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవానికి రావాలని కోరుతూ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ప్రత్యేకంగా ఆహ్వానించారు. శివపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో కమిటీ అధ్యక్షుడు పల్లెర్ల వెంకటేశ్ గౌడ్ (నర్సాపూర్ సర్పంచ్), రాములపల్లి--ర్యాకల్దేవుపల్లి సర్పంచులు మద్దెల రమాదేవి--సంపత్, సిద్ది తిరుపతి యాదవ్ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. "తప్పక హాజరవుతాను" అని ప్రభుత్వ విప్ విజయరమణారావు వారికి హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్**



**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు విద్య నగర్ కాలనీలో కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్ కలిసి సోమవారం చైర్మన్ పర్యటించి ప్రజాసమస్యలు అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వార్డులోని పలు వీధుల్లో లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీల నిర్మించినట్టు తెలిపారు. పార్టీలకు అతీతంగా వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. వారివెంట మున్సిపల్ ఆఫీసర్ రమేష్, కాలనీవాసులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

**- ఎస్సై మధుకర్**




రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై మధుకర్ పాల్గొన్న వాహనదారులు

**ఎలిగేడు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఎలిగేడు ఎస్సై మధుకర్ సూచించారు. ధూళికట్ట గ్రామ జీపీ కార్యాలయంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మధుకర్ మాట్లాడుతూ, వాహనదారులు జాగ్రత్తగా నడిపి ఇంటికి క్షేమంగా చేరుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, అతివేగంగా డ్రైవింగ్ చేయకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని కాపాడితే ప్రభుత్వం సర్టిఫికెట్‌తో పాటు ప్రోత్సాహకం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కరరావు, సర్పంచ్ మారం కొమురయ్య, కార్యదర్శి సురేష్, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతకార్మికుడికి గాయాలు

**ఎలిగేడు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దూళికట్ట గ్రామానికి చెందిన గీతకార్మికుడు భూసారపు కొమురయ్య గౌడ్ (58) సోమవారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయారు. తోటి కార్మికులు వెంటనే కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఆయన కుడి కాలు విరిగిందని, తక్షణ ఆపరేషన్ చేసి రాడు వేయాల్సి ఉంటుందని తెలిపారు. వృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న కొమురయ్య గౌడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ.15 వేల రూపాయలు మరియు ఎక్స్‌గ్రేషియా అందించాలని గౌడ సంఘం అధ్యక్షుడు నర్సయ్య గౌడ్తో పాటు నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేద్దాం

**- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేష్**



**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఏప్రిల్ 14న (మంగళవారం) నేడు నిర్వహించే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేష్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ సంఘాల నాయకులు కాలే మల్లయ్య, వస్పుల మానయ్య, మల్లెపోగు మల్లేష్, గోరటి దేవేందర్, ఏనుమల రమేష్ లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మహేష్ మాట్లాడుతూ.. అంబేద్కర్ అందరి వాడన్నారు. ఆయన త్యాగంతో ఏర్పడిన భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు, అన్ని వ్యవస్థలకు రక్షణ కల్పిస్తుందన్నారు. కాబట్టి కుల, మత, ప్రాంతీయ విభేదాలు లేకుండా అందరూ కలిసి అంబేద్కర్ జయంతి నిర్వహించడం మనందరి బాధ్యత అని అన్నారు. సమావేశంలో వడ్డే శ్రీను, వడ్డే లక్ష్మయ్య, కడారి మహేష్, ఒగ్గు శ్రీను, దేవేందర్, లండం చిన్న జంగయ్య, వస్పుల సాయిలు, రెవల్లి రాజు, కడారి మహేష్, నరేందర్, రవి రాథోడ్, మీసాల రమేష్, జంతుక శంకర్, హఫీజ్, నాజర్, అబ్దుల్ ఖలీం, శ్రీరాములు, శేఖర్ తదితరులు ఉన్నారు.

# కోఆప్షన్ పదవులకు బీఆర్ఎస్ సభ్యుల నామినేషన్



**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ తరపున కో ఆప్షన్ పదవులకు 4 సభ్యులు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము హాజరై మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు అభ్యర్థులు సయ్యద్ ఖలీల్, జంతుక అల్లాజీ, కమటం రాధమ్మ వెంకటయ్య, అస్మత్ బేగం లతో కలిసి నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. ఇటీవల వెలువడిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకున్న నాటకీయ పరిణామాలు చోటు చేసుకోవటంతో చైర్మన్ పీఠాన్ని కోల్పోయామని తెలిపారు. దీంతో మెజార్టీ కౌన్సిలర్ సభ్యులు ఉండటంతో కో ఆప్షన్ స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎనుమల్ల రమేష్, దుడ్డు ఆంజనేయులు యాదవ్, నాగిళ్ళ జగన్, ఎంగలి భాగ్యమ్మ రఘు, కాలే యశోదమ్మ, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం మరియు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్, సైదులు గౌడ్, పబ్బు పరమేష్ గౌడ్, కాలే విక్రమ్, జహంగీర్, శ్రీధర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా యువ నాయకుడు నాజర్ జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, మున్సిపల్ సోషల్ మీడియా కన్వీనర్ నాజర్ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ చేసి నాజర్ కు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయాల్లో మార్పు తెగలిగే శక్తి యువతలో ఉందని తెలిపారు. యువత విద్య ఉపాధితో పాటు రాజకీయ రంగంలో రాణించాలని సూచించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు కాలే మల్లయ్య, పూసల సత్యం, అబ్దుల్ ఖాదర్, అబ్దుల్ అలీమ్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, కుమార్ గౌడ్, దేవరశెట్టి మహేష్ తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య తెలంగాణలో అంగన్వాడీల పాత్ర కీలకం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని రైతువేదికలో ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. స్మార్ట్ ఫోన్ల ద్వారా పోషణ్ ట్రాకర్ యాప్ సాయంతో పిల్లల ఆరోగ్య వివరాలు, పోషకాహార కార్యక్రమాలను నమోదు చేయాలన్నారు. చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకోవాలని, పౌష్టికాహారం అందించాలని సూచించారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అంగన్వాడీలు మెరుగైన సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ శాంతి రేఖ, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కండె రంగయ్య, కౌన్సిలర్లు ఎద్రవోలు మహేష్, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, సర్పంచ్లు కర్ణాకర్ గౌడ్, కొప్పు యాదయ్య, నాయకులు కృష్ణ నాయక్, గుర్రం కేశవులు, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ ఖాదర్, శివలింగం, అబ్దుల్ అలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, విజయ్ నాయక్, నాజర్, కుమార్ గౌడ్, దేవరశెట్టి మహేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఉండాలి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని రైతువేదికలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 18 త్రిచక్ర స్కూటీల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, దివ్యాంగుల సంక్షేమ ప్రభుత్వ ప్రాధాన్యతలో ముందంజలో ఉందని తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల ఛైర్మెన్ వీరయ్య, సీడీపీఓ శాంతి రేఖ, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కండె రంగయ్య, కౌన్సిలర్లు ఎద్రవోలు మహేష్, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, సర్పంచ్లు కర్ణాకర్ గౌడ్, కొప్పు యాదయ్య, వికలాంగులు సంఘం నాయకులు ఆవుల వెంకటేష్, శంకర్, సుక్క వెంకటయ్య, నాయకులు కృష్ణ నాయక్, గుర్రం కేశవులు, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ ఖాదర్, శివలింగం, అబ్దుల్ అలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, విజయ్ నాయక్, నాజర్, కుమార్ గౌడ్, దేవరశెట్టి మహేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి

**ఉప్పల వెంకటేష్, గంప వెంకటేష్ గుప్తా**



**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా మళ్లీ బిఆర్ఎస్ పార్టీదే విజయం అని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు అన్నారు. ఇటీవల జరిగిన ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికలలో 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థిగా ఎనుముల రమేష్ ఎన్నికైన సందర్భంగా ఉప్పల వెంకటేష్ గుప్తా, గంప వెంకటేష్ గుప్తాలు కౌన్సిలర్ రమేష్ కు శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పదేళ్లలో కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఎనిమిదో వార్డు కౌన్సిలర్ గా గెలిచిన ఎనుముల రమేష్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుతో పాటు ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. కాలనీలో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాడుగుల పిఎసిఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, చెన్నారం మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మహేష్, శివ, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలపై అవగాహన సదస్సు




**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నగునూర్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆదేశాల మేరకు సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఏ అత్యంత కీలకమని, ఆర్థిక ఇబ్బందులు లేదా వెనుకబాటుతనం కారణంగా ఎవరికీ న్యాయం దూరం కాకూడదని వివరించారు. ఈ ఆర్టికల్ స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా ఉచిత న్యాయ సేవా సంస్థలు ఏర్పాటయ్యాయని తెలిపారు. నిరుపేదలు, అణగారిన వర్గాలు, మహిళలకు ఉచిత న్యాయ సలహాలు, న్యాయవాది నియామకం వంటి సేవలు అందిస్తున్నట్లు విద్యార్థులకు తెలియజేశారు. ఆర్టికల్ 14 ద్వారా సమానత్వం, ఆర్టికల్ 17 ద్వారా అస్పృశ్యత నివారణ, ఆర్టికల్ 21 ద్వారా జీవించే హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. అంబేద్కర్ ఆశించిన సామాజిక ప్రజాస్వామ్యం సాధించాలంటే ప్రతి ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, హక్కులతో పాటు బాధ్యతలను కూడా విస్మరించకూడదని సూచించారు. విద్యార్థులు రాజ్యాంగ విలువలను కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. మాలతి అధ్యక్షత వహించగా, న్యాయవాది కే. ఆనంద భాస్కర్, అధ్యాపకురాలు డాక్టర్ జి. వసుమతి, పర్యవేక్షకుడు టి. సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోఆప్షన్ ఎన్నికల సందడి

- ఆమనగల్లు మున్సిపాలిటీలో నాలుగు స్థానాలకు పోటీ
- దరఖాస్తుకు ఈనెల 15న ఆఖరిరోజు

**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీలో కో ఆప్షన్ ఎన్నికల సందడి మొదలైంది. మున్సిపాలిటీలో ఉన్న నాలుగు కో ఆప్షన్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఈ నెల 9న మున్సిపల్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన విషయం విధితమే. సోమవారం సాయంత్రం వరకు నాలుగు స్థానాలకు గాను 10 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుకు బుధవారం చివరిరోజు కావడంతో ఎక్కువ మంది ఆశావహులు తమ దరఖాస్తులు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. పదవులను ఆశిస్తున్న వారు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆశీస్సుల కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అర్హులు వీరే.. కోఆప్షన్ స్థానాలకు పోటీ చేయదలచుకున్న వారు



ఆమనగల్లు మున్సిపాలిటీలో ఓటరుగా నమోదై ఉండడంతో పాటు 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. నాలుగు స్థానాలలో రెండు స్థానాలను మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగి ఉన్న మాజీ ప్రజాప్రతినిధులకు కేటాయించారు. వీరిలో ఒకరు మహిళ అభ్యర్థి ఉం డాలి. మరో రెండు స్థానాలు మైనార్టీ వర్గాలకు కేటాయించారు. వీరిలో కూడా ఒకరు మహిళ అభ్యర్థి ఉండాలి. మాజీ ప్రజాప్రతినిధుల కోటాలో పోటీ చేసేవారు ఐదు సంవత్సరాలు వార్డు కౌన్సిలర్, చైర్మన్, వైస్ చైర్మన్ వార్డు మెంబర్ అన్ని పదవులు కలిపి ఐదు సంవత్సరాలకు తక్కువ కాకుండా పని చేసి ఉండాలి.. లేదా రెవెన్యూ మండల పరిధిలో సర్పంచ్, లేదా వార్డు మెంబర్ లేదా రెండు కలిపి ఐదు సంవత్సరాలు పనిచేసిన వారు అర్హులు. మైనార్టీలలో ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బుద్దిస్టులు, పార్శీలు దరఖాస్తు చేసుకోవచ్చు. వీరంత తమ అర్హతలను నిర్ధారించే పత్రాలతో బుధవారం సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# పరీక్షలు ముగిసే.. ఆనందం వెల్లివిరిసే.





**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పదో తరగతి పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొట్టారు. సోమవారం చివరి పరీక్ష రాసిన అనంతరం కేంద్రాల నుంచి విద్యార్థులంతా సంతోషంగా బయటకు వచ్చారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు ఆనందంతో బైబై చెప్పుకొన్నారు. కొంతమంది విద్యార్థులు సెల్ఫీలు దిగారు. చాలా కాలం కలిసి చదివిన వారంత పరీక్షల చివరిరోజు ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న వారు సాయంత్రానికే ఇళ్లకు బయలుదేరారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వీరిని తీసుకొని వెళ్లారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద కోలాహలమే కనిపించింది. మళ్లీ కలుద్దాం మిత్రమా అంటూ ఇంటి బాట పట్టారు.

# 135వ డాక్టర్ అంబేద్కర్ జయంతి - సమాజ మార్పుకు చిహ్నం

భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన భావాలకు మరణం లేదని ప్రతి నోటా వినిపిస్తోంది. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించడానికి ఊరూ వాడా సిద్ధమవుతున్నాయి. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన అంబేద్కర్ చిన్న వయసులోనే తల్లి తండ్రిని కోల్పోయి, అత్త వద్ద పెరిగారు. సతారాలో పాఠశాల విద్యను పూర్తి చేసి, బొంబాయిలో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. 1906లో రమాబాయిని వివాహం చేసుకున్నారు. ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, బరోడా ఇన్స్టిట్యూట్‌లో చేరారు. అనంతరం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, గ్రేస్ ఇన్, జర్మనీలోని బాన్ యూనివర్సిటీలో చదువుకున్నారు. 1924లో ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చి అణగారిన వర్గాల సంక్షేమం కోసం సంఘాన్ని స్థాపించారు. 1927లో బహిష్కృత భారత్ అనే పత్రికను ప్రారంభించి, అణగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తెచ్చారు. 1936లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించి, ది యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్ పుస్తకంలో కులవ్యవస్థను తీవ్రంగా విమర్శించారు. వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో



కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. స్వాతంత్ర్యం అనంతరం 1947లో దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా నియమితులై, రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా పనిచేశారు. భారత రాజ్యాంగంలో సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం నిర్మూలన వంటి అంశాలను ప్రతిష్ఠించారు. ఆయన 64 సబ్జెక్టులలో మాస్టర్స్ డిగ్రీలు సాధించి, 9 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలిగారు. 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో బౌద్ధమతం స్వీకరించిన అంబేద్కర్, అదే ఏడాది డిసెంబర్ 6న ఢిల్లీలో కన్నుమూశారు. ఆయనను బోధిసత్వ బిరుదుతో బౌద్ధ గురువులు సత్కరించారు. పింగళి వెంకయ్యతో జాతీయ పతాకాన్ని రూపొందించడంలో, జాతీయ చిహ్నంలో అశోకచక్రానికి చోటు కల్పించడంలో ఆయన పాత్ర విశేషం. డాక్టర్ అంబేద్కర్ జీవితం, ఆలోచనలు, కృషి భారత సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయి. ఆయన 135వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనకు ఘన నివాళులు అర్పించబడుతున్నాయి.

**వ్యాసకర్త**

**వేల్పుల మహేందర్, ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంఈడి**



# నూతన ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం




**ఆమనగల్లు, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు ను సోమవారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆమనగల్లు పరిధిలో ప్రజలు పటిష్టమైన రక్షణ కల్పించేందుకు కృషి చేయాలని, శాంతి భద్రతల విషయంలో ఏలాంటి నిర్లక్ష్యం వహించొద్దని డైరెక్టర్ వస్పుల శ్రీశైలం కోరారు. అనంతరం ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఆమనగల్లు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రజలు సహకారం పోలీస్ శాఖ కు పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన తెలిపారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలే మల్లయ్య, మల్లెపాకుల జగదీష్ ఉన్నారు.

# డిమాండ్లు నెరవేర్చే వరకు ఆర్టిజన్ల సమ్మె విరమించేది లేదు

**మంథని, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్, అన్ మాండ్, పీస్ రేట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు నిరవధిక సమ్మె విరమించేది లేదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ తుల నాగరాజు స్పష్టం చేశారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని పర్యటన సందర్భంగా జేఏసి నేతలు ఆరు



ప్రధాన డిమాండ్లతో వినతి పత్రాన్ని సమర్పించారు. విద్యార్హత ప్రకారం ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ కల్పించడం, ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయడం, అన్ మాండ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించడం, పీస్ రేట్ కార్మికులకు జీఓ నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించడం, 2026 వేతన సవరణ అమలు చేయడం వంటి అంశాలను వారు కోరారు. ఈనెల 8వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్, అన్ మాండ్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కమిటీలతో కాలయాపన చేసి కార్మికులను రెచ్చగొట్టవద్దని హెచ్చరిస్తూ, ప్రభుత్వం చర్చలకు రాకపోతే కార్మికుల కుటుంబాలతో ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టడానికి సిద్ధమని జేఏసి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ తుల నాగరాజు, కో చైర్మన్ నాయిని ఓదెలు, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, కో కన్వీనర్ దండే దేవేందర్, చిప్ప వెంకటరమణ, ఇరుకుళ్ళ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. సమ్మె ఆరో రోజు విజయవంతంగా కొనసాగుతుండగా, కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాగం శ్రీనివాస్ యాదవ్

**పాలకుర్తి, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాగం శ్రీనివాస్ యాదవ్‌ను నియమించారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ



అధ్యక్షుడు కోరుకంటి చందర్ సోమవారం ఈ నియామకాన్ని ప్రకటించారు. శ్రీనివాస్ యాదవ్ 2004 నుండి తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని స్వరాష్ట్ర సాధనలో భాగస్వామి అయ్యారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఇప్పటి వరకు మారకుండా పనిచేయడం వల్ల అధిష్ఠానం ఆయనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవిని అప్పగించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అధిష్ఠానం తనను గుర్తించి బాధ్యత అప్పగించడం వల్ల తనకు మరింత కర్తవ్యబాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలకు, కోరుకంటి చందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన సభ




**దేవరకొండ ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ).** దేవరకొండ మండలం, మైనంపల్లి గ్రామంలో సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయకత్వంలో రోడ్డుప్రమాధాలను అరికట్టేందుకు గ్రామసభను ఏర్పాటుచేసారు. ఈసమావేశానికి దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు,సిఐ వెంకట్ రెడ్డి,హాజరై ప్రజలకురోడ్డుప్రమాదలపై అవగాహన కల్పించారు. ఆదేవిధంగా అందరూ హెల్మెంట్ వాడాలని. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని అన్నారు. వాహనాలకు రిజిస్ట్రేషన్ పేపర్స్,ఇన్సూరెన్స్, లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు అనంతరం రోడ్డు సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ లాలూ నాయక్, పాలకవర్గ సభ్యులు లక్ష్మీ ప్రశాంత్, పులిజాల సంతోష వెంకట్, కొర్ర కిషన్ నాయక్,పులిజాల నాగరాజు,మూడవత్ సోత్ నాయక్,అధికారులు భాగ్యలక్ష్మి,కమలమ్మ, బుజ్జి,లచ్చి, కలమ్మ,ధనమ్మ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కుక్కల దాడితో ఆవు మృతి



**గన్నేరువరం, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామంలో కుక్కల దాడులు గ్రామస్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక ఘటన మరవకముందే మరో ఘటన చోటుచేసుకోవడంతో ప్రజలు భయాంభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామానికి చెందిన రైతు బైరి బుచ్చిరెడ్డి పాడి ఆవు ఆదివారం కుక్కల దాడికి గురై మృతి చెందింది. సుమారు రూ.60 వేల విలువ గల ఆవును కుక్కలు కొరికి తినడంతో రైతు తీవ్ర నష్టాన్ని చవిచూశాడు. ఈ ఘటనపై బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల వివరాల ప్రకారం సమీప ప్రాంతాల్లో కోళ్ల వ్యర్థాలను నిర్లక్ష్యంగా పడేయడం వల్ల కుక్కలు గుంపులుగా చేరుతున్నాయని తెలిపారు. ఈ కుక్కలు పశువుల పాకల్లోకి చేరి వందల సంఖ్యలో తిరుగుతూ పశువులపై దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మూడవ ర్యాంక్ సాధించిన పుప్పాల అక్షయకు ఘన సన్మానం



**హుస్నాబాద్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కోహెడ మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన పుప్పాల అక్షయ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆమె నివాసంలో ఘనంగా సన్మానించారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన అక్షయ తన కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. పుప్పాల రమ్య--రమేష్ దంపతుల తృతీయ పుత్రిక అయిన అక్షయ హన్మకొండలోని ఎస్.ఆర్.ఐ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి కాలేజ్ టాపర్‌గా నిలవడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించడం విశేషమని కొనియాడారు. ఈ విజయంతో కోహెడ మండలానికి మంచి పేరు తీసుకువచ్చిందని, భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఇట్టబోయిన తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధికి పెద్దపీట

### - డ్రైనేజీ పనులకు మేయర్ భూమి పూజ



**కరీంనగర్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ పాలకవర్గ లక్ష్యమని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. 28వ డివిజన్ కిసాన్ నగర్లో ఆయన పర్యటించి, నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎస్‌డబ్ల్యూ.జీ పైపులైన్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ బాస్కర్ నాయక్తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పర్యటనలో భాగంగా మేయర్ స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ఈ అధునాతన పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, టెండర్ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మేయర్ మాట్లాడుతూ కరీంనగర్ నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని, ఈ కొత్త డ్రైనేజీ వ్యవస్థ వల్ల మురుగునీటి సమస్య తొలగిపోవడమే కాకుండా దోమల బెడద, దుర్వాసన తగ్గుతాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం, మార్గదర్శకత్వంతో నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిడి వేణు, నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమ్మెపై తీవ్ర విమర్శలు



**హుస్నాబాద్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ ఎలక్ట్రిసిటీ డి.ఈ కార్యాలయం ముందు విద్యుత్ కార్మికులు ఆరు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తూ తమ ప్రాణాలను పణంగా పెడుతున్నా మంత్రి పొన్నం మరియు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీఎస్పీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం కార్మిక వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోందని వారు ఆరోపించారు. ఆర్టిజన్లు, ఎస్పీఎం కార్మికులు, సెక్యూరిటీ గార్డులు, స్టోర్ హమాలీలు, విలేజ్ వర్కర్లు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుంటే ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉండటం దురదృష్టకరమని నాయకులు పేర్కొన్నారు. బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కేవలం ఎన్నికల మాటలుగానే మిగిలిపోయాయని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. విద్యుత్ కార్మికులకు ఏపీఎస్ఈబీ ఉద్యోగుల మాదిరిగా ప్రయోజనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో గుర్తించిన 23 వేల ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులతో పాటు మిగిలిన 136 మందిని కూడా వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కరెంట్ బిల్లులు కొట్టే కార్మికులు, ఎస్పీఎం కార్మికులు, సెక్యూరిటీ గార్డులు, స్టోర్ హమాలీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి జీఓ నెం.11 ప్రకారం వేతనాలు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకుడు బుర్ర వెంకన్న మాట్లాడుతూ 2026 పీఆర్సీ అమలులో ప్రభుత్వం ఆలస్యం చేయడం కార్మికుల పట్ల అన్యాయం అని, వెంటనే అమలు చేయకపోతే దీక్షలు మరింత తీవ్రతరం అవుతాయని హెచ్చరించారు. సామాజిక కార్యకర్త వడ్డేపల్లి మల్లేశం మాట్లాడుతూ అర్హులైన కార్మికులను దశలవారీగా ఆర్టిజన్లుగా మార్చాలని, ప్రభుత్వం వెంటనే చర్చలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల రవీందర్, బుర్ర శ్రీనివాస్, బుర్ర వెంకన్న, వడ్డేపల్లి మల్లేశం, కార్మిక సంఘ నాయకులు పప్పు వెంకటేశ్వర్లు, గొర్ల కుమార్ యాదవ్, బోయిని సమ రాజు తదితరులు పాల్గొన్నారు. సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం కానున్నాయని నాయకులు హెచ్చరించారు.

# గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు






**గన్నేరువరం/పాలకుర్తి, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గన్నేరువరం మండలంలోని యాస్వాడ గ్రామంలో గ్రామ సెక్రటరీ వంగల శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి రోడ్డు సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గ్రామ సర్పంచ్ కటకం తిరుపతి, రిటైర్డ్ ఆఫీసర్ గువ్వల పోచయ్య, డాక్టర్ అప్పిడి శ్రీరామ్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ పుష్పలత, ఆశా వర్కర్ మంజుల, ఉప సర్పంచ్ గువ్వల భాగ్యలక్ష్మి, ప్రభుత్వ ఉద్యోగి వడ్లూరు రాజేష్, యువ నాయకులు గువ్వల సత్యం, మామిడి పెల్లి లక్ష్మణ్, వార్డ్ సభ్యులు మమత, అనిల్ తదితరులు సభ్యులుగా నియమితులయ్యారు. కమిటీ సభ్యులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు పక్కలు శుభ్రంగా ఉంచాలని, బావులు లేదా ఇతర నిర్మాణాలు రహదారి ఇరుపక్కల అడ్డంకులుగా లేకుండా చూడాలని నిర్ణయించారు. ప్రజల భద్రత కోసం ఈ చర్యలు అత్యంత అవసరమని వారు పేర్కొంటూ సమాజం మొత్తం బాధ్యతగా ఈ అంశాన్ని గుర్తించి రోడ్డు భద్రతను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేశారు. అదే రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాలకుర్తి మండలంలోని బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో కూడా రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేశారు. ఎస్ఐ నూతి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రతకు పాటించవలసిన నియమాలు, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ రూల్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామానికి తొమ్మిది మంది సభ్యులతో భద్రత కమిటీలను నియమించారు. బసంతనగర్ కోదండరామాలయం కళ్యాణ మండపంలో జరిగిన సభలో ఎంపీడీఓ శశికళ, ఎమ్మార్వో జే. సునీత, ఎంపీఓ సుదర్శన్, సర్పంచ్ పర్శవేణి శ్రీనివాస్, ఉప సర్పంచ్ తమ్మినవేని మౌనిక, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ కమిటీల ద్వారా గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతుల డిమాండ్



**హుస్నాబాద్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వరికి కోతలు ప్రారంభమైనా వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఐకెపి సొసైటీలు, మార్కెట్ యార్డ్‌ల ద్వారా కొనుగోళ్లు ప్రారంభిస్తామని చెప్పిన ప్రభుత్వం మాటల్లోనే పరిమితమై, ఆచరణలో శూన్యంగా ఉందని ఆయన ఘాటు విమర్శలు చేశారు. ఇప్పటికే రైతులు ఐకెపి కేంద్రాలు, మార్కెట్ యార్డ్‌లలో వడ్లు పోసి రోజుల తరబడి కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నా అధికారులు స్పందించకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులు, మిల్లర్లు రైతులను నిలువునా దోపిడీ చేస్తూ కనీస మద్దతు ధరను అమలు చేయకుండా కేవలం రూ.1800 మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనంగా 'తాను సంచి' పేరిట 3--5 కిలోల వరకూ వడ్లు తీసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అకాల వర్షాల భయం నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, ఒకవైపు మొక్కజొన్న, మరోవైపు సన్‌ఫ్లవర్, అలాగే వడ్ల రైతులు కూడా కొనుగోళ్ల కోసం రోజుల తరబడి వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఈ పంటల కొనుగోళ్లలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందినారని తీవ్ర విమర్శలు చేశారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి రైతుల పంటలను పూర్తిగా కొనుగోలు చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని కవ్వ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## సహజ వనరులైన గుట్టలను అక్రమార్కుల నుంచి రక్షించాలి - ఆకుల స్వామి



**పెద్దపల్లి, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా వ్యాప్తంగా సహజ వనరులైన గుట్టలను అక్రమార్కుల నుంచి రక్షించాలని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ జిల్లాలో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లమ్మ గుట్టతో పాటు అనేక ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని, చెత్త యంత్రాలతో రాత్రింబవళ్లు మట్టి తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ, గనులశాఖ అధికారులు అనుమతులు ఇవ్వకుండా అక్రమ తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. అక్రమ తవ్వకాలతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందని, అటవీ ప్రాంతాల్లోని గుట్టలు, ఎత్తయిన ప్రదేశాలు మాయమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణులు తమ ఆవాసాలను కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ తవ్వకాలు కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాక్ రాష్ట్ర కో కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ నేతతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతాపై అవగాహన సదస్సు

**హుస్నాబాద్/కరీంనగర్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హుస్నాబాద్ మండలంలోని నాగారం గ్రామంలో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇజ్జగిరి బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ప్రమాదకర చర్యలను నివారించాలని తల్లిదండ్రులకు సూచించారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో నిల్వ నీటిని తొలగించి, గుంతలను మట్టితో నింపి రహదారులను శుభ్రంగా ఉంచాలని నిర్ణయించారు. ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి యాక్సిడెంట్లు జరగకుండా చూడాలని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. అదే రోజు కరీంనగర్ పట్టణంలో కూడా రహదారి భద్రతా కార్యక్రమాలు జరిగాయి. కొత్తపల్లి మార్కెట్లో ట్రైని ఐపీఎస్ అధికారి సోహం సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యువత, విద్యార్థులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సులు పొందాలని, టూ వీలర్ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని,




ఫోర్ వీలర్ వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మారుతీనగర్ చౌరస్తాలో కూడా "రహదారి భద్రత ప్రతిజ్ఞ" కార్యక్రమం జరిగింది. 36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్ పాల్గొని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని ప్రజలకు సూచించారు. హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడం, సిగ్నల్స్ పాటించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ అధికారులు, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రహదారి భద్రతను కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. హుస్నాబాద్--కరీంనగర్ ప్రాంతాల్లో రహదారి ప్రమాదాల నివారణకు ఈ అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

**- మేయర్ కొలగాని శ్రీనివాస్**

**కరీంనగర్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వేసవి కాలంలో నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మానేరు డ్యాం సమీపంలోని నీటి శుద్ధీకరణ కేంద్రం, బూస్టర్ పంపులు, ఇన్‌టెక్ వెల్‌ను ఆయన పరిశీలించారు. ఫిల్టర్ బెడ్‌లోని నీటి సంపులను తనిఖీ చేసి, ల్యాబ్‌లో జరుగుతున్న నాణ్యత పరీక్షల రికార్డులను పరిశీలించారు. శాస్త్రీయంగా శుద్ధి చేసిన తర్వాతే నీటిని సరఫరా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పైపులైన్ల లీకేజీలను వెంటనే



అరికట్టాలని, లో-ప్రెషర్ సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి సరిచేయాలని సూచించారు. అత్యవసర మరమ్మతుల కోసం ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ అమృత్ 2 పథకం కింద నిర్మిస్తున్న కొత్త రిజర్వాయర్ పనులను పరిశీలించి, పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. డ్యాంలో నీటి మట్టం తగ్గిన కారణంగా ప్రస్తుతం రోజు తప్పి రోజు నీటిని సరఫరా చేస్తున్నామని, అవసరమైన నీటి సామర్థ్యం కోసం ఇరిగేషన్ శాఖకు లేఖ రాసినట్లు మేయర్ తెలిపారు. నగర ప్రజలు తాగునీటి విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం సమయానికి నీటిని అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో కార్పొరేటర్లు వసంత లక్ష్మి భూమయ్య, మాసం గణేష్, ఎస్ఈ రాజ్ కుమార్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పల్లె పల్లెకు తీసుకెళ్లాలి

**హుస్నాబాద్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14ను కేంద్ర ప్రభుత్వం జాతీయ సెలవు దినంగా ప్రకటించడం హర్షణీయమని అన్నారు. దేశవ్యాప్తంగా కార్యాలయాలకు సెలవు ఇవ్వడం గౌరవప్రదమైన చర్యగా అభివర్ణించారు. అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడు అని కొనియాడుతూ, ఆయన చూపిన మార్గం నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చేసిన సేవలు అపూర్వమని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని పల్లె పల్లెకు తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం దేశానికి దిక్సూచి వంటిదని, అది బలంగా నిలవాలంటే ప్రజల్లో అవగాహన పెరగాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించాలని, యువతకు హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని సూచించారు. డాక్టర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మౌలో జన్మించి, భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఆయన 135వ జయంతిని ఘనంగా నిర్వహించాలని వలస సుభాష్ చంద్రబోస్ కోరారు.

# మెడికవర్ ఆసుపత్రిని సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ డిమాండ్

**కరీంనగర్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో రోగులు చికిత్స కోసం వెళ్లి మరణించడం వంటి ఘటనలు వరుసగా జరుగుతున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాల నుంచి లాభాల కోసం డిఎంహెచ్‌వో తనిఖీలు నిర్వహించడం లేదని ఆరోపించారు. ఆసుపత్రి భవనం నిర్మాణం సురక్షితంగా లేకపోవడం, ఫైర్ యాక్సిడెంట్ జరిగితే రోగులు బయటకు రావడానికి వీలు లేకుండా ఉండటం, సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వంటి సమస్యలను ఆయన ప్రస్తావించారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోగుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. గతంలో జరిగిన మరణాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచాల మురళి, రఘు, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముంబాపూర్‌లో అంగరంగ వైభవంగా రక్త మైసమ్మ జాతర

**వికారాబాద్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**




పెద్దముల్ మండలంలోని ముంబాపూర్ గ్రామంలో సోమవారం రక్త మైసమ్మ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర పురస్కరించుకొని ఊరంతా బోనాలు ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. మంగళవారం జాతర ముగింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. జాతర సందర్భంగా ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం, పోతురాజుల విన్యాసం, ఒగ్గు కళాకారుల నృత్యాలు గ్రామంలో పండగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గురువ ధనరాజ్, కురువరాజు, కురువ వెంకటయ్య, బల్ల పెంటప్ప, సర్పంచ్ భార్గవి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ మోహిత్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వీధుల్లో మూగజీవాల వల్ల ఇబ్బందులు ఎదురుకుంటున్న వాహనదారులు



**కరీంనగర్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ పట్టణంలోని భగత్ నగర్, కట్ట రాంపూర్, గణేష్ నగర్, మార్కెట్ ప్రాంతాల్లో మూగజీవాలు రోడ్లపై సంచరిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఆవులు, ఎడ్లు, దూడలు రోడ్లపై అడ్డంగా వెళుతూ, మధ్యలో నిద్రించడం వల్ల వాహనాలు నడిపే వారికి ప్రమాదాలు సంభవించే అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు మున్సిపల్ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకుని మూగజీవాలను గోశాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. గోప్రేమికులు వాటి సంరక్షణ కోసం గోశాలలు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో వాహనదారులకు స్పష్టంగా కనబడేలా వాటి కొమ్ములకు ఎరుపు రంగు రేడియం స్టిక్కర్లు అంటించాలని సూచించారు. గోరక్షణ సమితి సభ్యులు కూడా మూగజీవాలను గోశాలలో వదిలివేయాలని, ప్రజల భద్రత కోసం మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గణేష్ నగర్ బైపాస్ రోడ్డులో తీవ్రంగా. మారిన డ్రైనేజీ సమస్య

**కరీంనగర్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కరీంనగర్ పట్టణంలోని గణేష్ నగర్ 57వ డివిజన్ బైపాస్ రోడ్డులో గల పెద్ద మోరి పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీ లోపల చెట్లు పెరగడంతో పాటు చెత్తాచెదారాలు పేరుకుపోవడం, సైడ్ వాల్సు కూలిపోవడం, బండరాళు డ్రైనేజీలో పడిపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోతోంది. దీనివల్ల దుర్వాసన వ్యాపించి దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. స్థానికులు చెబుతున్న ప్రకారం, ఈ మురుగు నీటిలో దోమలు గుడ్లు పెట్టడం వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. గణేష్ నగర్, హనుమాన్ నగర్ ప్రజలు దోమల కాటుకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. డ్రైనేజీ శుభ్రపరిచే పనులు చేపట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

**కరీంనగర్, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి, కరీంనగర్‌లో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో తుదివత్సర విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఆనందభరితంగా, భావోద్వేగపూరితంగా జరిపారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. అఫ్సారి ఉస్మాని ముఖ్య అతిథిగా హాజరై తుదివత్సర విద్యార్థులకు భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆశీస్సులు అందించారు. వాణిజ్య విభాగ ఇన్‌చార్జ్ డా. బి. రజని దేవి విద్యార్థుల కృషి, క్రమశిక్షణను ప్రశంసిస్తూ ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఐక్యుఏసి సమన్వయకర్త డా. ఎం. కల్పన, టీఎస్కేసి సమన్వయకర్త డా. డి. శ్రీనివాస్ విద్యార్థులను ఉత్సాహపరుస్తూ భవిష్యత్తు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ ఉపాధ్యాయులు జె. స్వప్న, ఎస్. సుధామ, ఆర్. సతీష్, కె. అనూష, టి. కృష్ణవేణి, ఎం. సృజనతో పాటు తెలుగు, ఇంగ్లీష్, కంప్యూటర్ విభాగాల ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు, ఫన్నీ టైటిల్స్ పంపిణీతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగింది. తుదివత్సర విద్యార్థులు కళాశాల, ఉపాధ్యాయులు, జూనియర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ విద్యా ప్రయాణాన్ని స్మరించుకున్నారు.

## ప్రమాదాల నివారణకై ఎస్.ఐ కొప్పుల స్వాతి సమక్షంలో రోడ్డు మరమ్మత్తులు



**హుస్నాబాద్ , ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా సైదాపూర్ మండలంలోని సోమారం చౌరస్తా వద్ద ఎస్.ఐ కొప్పుల స్వాతి పర్యవేక్షణలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. సైదాపూర్--కరీంనగర్ ప్రధాన రహదారిపై ఏర్పడిన ప్రమాదకర గుంతలను పూడ్చివేయడం ద్వారా వాహనదారుల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చారు.గత కొంతకాలంగా రహదారి దెబ్బతినడంతో పెద్ద గుంతలు ఏర్పడి, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాల అవకాశాలు అధికంగా ఉండటంతో ముందస్తు చర్యగా ఈ మరమ్మత్తులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమారం సర్పంచ్ కందుల అనిత--అంజి, మాజీ సర్పంచ్ కందుల సంపతి, గుంటి వెంకటేశ్, గడ్డం శ్రీను, గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొని శ్రమదానంతో కంకర--సిమెంట్ మిశ్రమంతో గుంతలను పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ కొప్పుల స్వాతి మాట్లాడుతూ ప్రజల భద్రతే తమ ప్రధాన బాధ్యత అని, రహదారిపై ఉన్న గుంతలు ప్రమాదాలకు దారి తీస్తున్నందున ముందస్తుగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు.రోడ్డు మరమ్మత్తులపై వాహనదారులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన ప్రతిజ్ఞ



**దేవరకొండ ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ).**
నల్లగొండ జిల్లా,డిండి మండలం, గోనబోయినపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 లో భాగంగా గ్రామ పోలీస్ అధికారి హుస్సేన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మరియు ప్రమాదాల పైన అవగాహన కార్యక్రమము నిర్వహించారు.సర్పంచ్ వర్కాల బాల నారాయణ ,ఉప సర్పంచ్ బద్దెల బాల లింగయ్య పాల్గొన్నారు.గ్రామ పోలీస్ అధికారి హుస్సేన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం పైన వెళ్లేటప్పుడు శిరస్త్రధారణి(హెల్మెట్) తప్పని సరిగా ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పక ధరించాలని, వాహానాలకు సంబంధించిన పేపర్లు ఇన్సూరెన్స్, అన్ని కలిగి ఉండాలని అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు



**వెల్దండ, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండల కేంద్రంలో సోమవారం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. "వాహనాలు నడిపి క్షేమంగా తిరిగి రావాలి. ప్రమాదం జరిగితే కుటుంబం పడే బాధ వర్ణనాతీతం" అని అన్నారు.గ్రామస్థులతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి, రంగనాథం, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేష్, పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, నాయకులు రషీద్, మట్ట భరత్, తిరుపతి రెడ్డి, ముదిగొండ రమేష్, మరేపల్లి శ్రీను, సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు



**మర్రిగూడ, ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు భద్రతపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారుఈ సందర్భంగా ఎస్సై మునగాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వాహనాలు నడుపుతున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని, యువత మత్తు పదార్థాలకు బానిసై ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిబంధనలు తప్పక పాటించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామస్తుల చేత రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ, కార్యదర్శి నజీరా, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డొనాల్డ్ ట్రంప్‌నకు బ్రిటన్ షాక్..

### హోర్ముజ్ దిగ్బంధానికి మద్దతు ఇవ్వబోమని స్పష్టం



**న్యూఢిల్లీ ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హోర్ముజ్ జలసంధిని దిగ్బంధించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. అయితే, ఈ విషయంలో అమెరికా మిత్ర దేశంగా పేరున్న బ్రిటన్ షాకిచ్చింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపింది. ఈ విషయంలో తాము ట్రంప్‌నకు మద్దతు ఇవ్వడం లేదని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం బీబీసీతో మాట్లాడారు.హోర్ముజ్‌ను దిగ్బంధించాలంటూ అమెరికా తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. తమ దేశం ఉద్రిక్తతలు పెరగాలని కోరుకోదని, స్థిరత్వానికే ప్రాధాన్యమిస్తుందన్నారు. ప్రపంచంలోనే అత్యంత కీలకమైన నౌక రవాణా మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసేయకుండా, సురక్షితంగా నౌకలు రవాణా జరిగేలా చూడాలన్నారు. హోర్ముజ్‌ను సైనిక చర్య ద్వారా అడ్డుకోవడంకన్నా, దీన్ని పూర్తిస్థాయిలో ఎలా అందుబాటులోకి తీసుకురావాలో ప్రయత్నించాలని సూచించారు. తమ దేశ నావికా దళం ఇతర నౌకల్ని, మార్గాల్ని అడ్డుకోవడం కన్నా.. సురక్షితంగా నౌకల రవాణా జరిగేలా చూడటం కోసమే పని చేస్తుందని స్టార్మర్ వివరించారు. అంతకుముందు కూడా కీర్ స్టార్మర్.. ఇరాన్ యుద్ధంపై స్పందించారు. తాము ఇరాన్ యుద్ధంలో అమెరికాతో కలిసి పాల్గొనడం లేదని తెలిపారు. సరైన ప్రణాళిక, చట్టపరమైన అవసరాలు లేకుండా యుద్ధంలోకి దిగబోమని చెప్పారు. భారీ యుద్ధంలో పాల్గొనడం కన్నా, జాగ్రత్తగా, స్వతంత్రంగా వ్యవహరించడమే ఈ పరిస్థితిల్లో మంచిది అని అభిప్రాయపడ్డారు. ఇక, హోర్ముజ్‌ను అమెరికా దిగ్బంధించే ప్రక్రియ భారత కాలమానం ప్రకారం రాత్రి ఏడున్నర గంటలకు మొదలవుతుంది.

## యూకేలో శాశ్వత నివాసానికి పదేండ్లు!



**లండన్ : ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాశ్వత నివాస నిబంధనలను యూకే కఠినతరం చేయనున్నది. ఆ దేశ హోం మంత్రి షబానా మహమూద్ ఈ విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. శాశ్వత నివాసానికి అనుమతి కోసం దరఖాస్తు చేసుకునే వలసదారులకు ప్రస్తుతం ఉన్న 5 ఏండ్ల నివాస గడువును పదేండ్లకు పెంచనున్నట్టు చెప్పారు. మరికొన్ని విభాగాల కింద వలసదారులు శాశ్వత నివాసం కోసం 20 ఏండ్లు ఎదురుచూడాల్సి రావొచ్చు. మరోవైపు శాశ్వత నివాస అర్హత నిబంధనలను కూడా యూకే కఠినతరం చేయనున్నది.దరఖాస్తుదారులకు ఎటువంటి నేర చరిత్ర ఉండకూడదు. ఆంగ్లభాషా నైపుణ్యం కూడా మెరుగ్గా ఉండాలి. గత మూడేండ్లుగా ఏటా 12,570 పౌండ్ల కంటే ఎక్కువగా సంపాదిస్తూ ఉండాలి. ఫుల్‌టైమ్ ఎంప్లాయ్‌మెంట్ అవకాశం తక్కువగా ఉన్నవారు, శరణార్థులు, ఫ్యామిలీ వీసాదారులు, వర్క్ వీసాలపై ఆధారపడిన వారిపై ఈ కొత్త నిబంధనల ప్రభావం అధికంగా ఉండనుంది. అయితే వ్యక్తిగత పరిస్థితుల ఆధారంగా పదేండ్ల బేస్‌లైన్ మారొచ్చని సమాచారం.

## బిజెపి ప్రభుత్వ హయాంలో అన్యాయం పరాకాష్టకు చేరింది



**నోయిడా ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
: నోయిడా ఫేజ్ 2లోని హోసియరీ కాంప్లెక్స్‌కు చెందిన కార్మికులు తమ జీతాన్ని పెంచమని డిమాండ్ చేస్తూ సోమవారం నిరసన చేపట్టారు. వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుకునేందుకు శాంతియుతంగా నిరసన చేస్తున్న కార్మికుల్ని పోలీసులు అడ్డుకున్నారు. మహిళా ఉద్యోగినిపై లాఠీఛార్జీ ప్రయోగించడంపై నిరసనకారులు పోలీసు వాహనాలకు, ప్రభుత్వ వాహనాలకు నిప్పుపెట్టారు. ఈ ఘటనపపై సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ రాష్ట్ర యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలో అన్యాయం పరాకాష్టకు చేరిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని రకాల అన్యాయాలు జరుగుతున్నాయి. ఆర్థికంగా అన్యాయం జరుగుతోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం వల్ల అన్యాయం జరుగుతుంది. అధికమవుతున్న నిరుద్యోగం వల్ల అన్యాయం జరుగుతోంది. ఈరోజు నోయిడాలో మనం చూసింది ఏమిటంటే.. కార్మికులు తమ హక్కులను పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు అని అఖిలేష్ ఎత్తిచూపారు. ఈ పరిస్థితికి పరిపాలన, రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని అఖిలేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల్లో కార్మికుల జీతాలు పెంచినప్పుడు, ఉత్తర ప్రదేశ్‌లో ప్రభుత్వం ఎందుకు ఉపశమనం కల్పించడం లేదు అని అఖిలేష్ రాష్ట్ర ప్రభుతాన్ని ప్రశ్నించారు.


## 'సర్'లో తొలగించిన వారికి ఓటేసేందుకు నో ఛాన్స్..

### -స్పష్టం చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
'సర్' ప్రక్రియలో తొలగించిన ఓటర్లకు ఈసారికి ఓటు వేసే అవకాశం కల్పించలేమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈ విషయంలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో 'సర్' ప్రక్రియ అనంతరం లక్షలాది మంది ఓటర్లను ఎన్నికల సంఘం తొలగించిన సంగతి తెలిసిందే. తొలగించిన వారిలో పేర్లు కోల్పోయిన కొందరు ఓటర్ల తరఫున టీఎంసీ పార్టీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించింది.సర్' ద్వారా ఓటు హక్కు కోల్పోయిన వారికి ఈ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరుతూ టీఎంసీ లీడర్ కల్యాణ్ బెనర్జీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వారికి ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఈ అంశంలో 1.6 మిలియన్ల ఓటర్ల అభ్యర్థనలు సంబంధిత వ్యవస్థల వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, వారందరికీ ఓటు వేసే అవకాశం ఇవ్వాలని కోరారు. దీనిపై సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా ఆధ్వర్యంలోని బెంచ్ విచారణ జరిపింది. ఇది సాధ్యం కాని విషయం అని కోర్టు పేర్కొంది. ఈ అంశం సంబంధిత ట్రిబ్యునల్స్ వద్ద పెండింగ్‌లో ఉందని, తాము జోక్యం చేసుకోవడం వల్ల వాటి న్యాయ ప్రక్రియకు భంగం కలుగుతుందని కోర్టు అభిప్రాయపడింది. 'సర్'లో ఓటు కోల్పోయిన వారికి అవకాశం కల్పిస్తే దీనిపై విచారణ జరుపుతున్న ట్రిబ్యునల్స్ మీద ఒత్తిడి పెరుగుతుందని, అనవసర, గందరగోళ పరిస్థితిని తాము సృష్టించలేమని తెలిపింది. ఇందుకు అనుమతిస్తే, దీనితో సంబంధం ఉన్న ఇతరుల ఓటు హక్కుల్ని తొలగించినట్లవుతుంది అని కోర్టు వ్యాఖ్యానించింది. ఇప్పటికే సర్‌కు సంబంధించి 3.4 మిలియన్ల అభ్యర్థనలు పెండింగ్‌లో ఉన్నాయని జస్టిస్ జోయ్‌మాల్యా తెలిపారు. ఈ నేపథ్యంలో తాము వారికి ఓటు వేసే అవకాశం కల్పించలేమని స్పష్టం చేసింది. ఎన్నికలకు ముందే పశ్చిమ బెంగాల్‌లో పలువురు పేర్లను ఓటర్ల జాబితా నుంచి 'సర్' అనంతరం ఈసీ తొలగించింది. తుది ఓటర్ల జాబితా ప్రకటించింది. దీంతో ఎన్నికలకు ముందు ఇందులో కొత్త పేర్లు చేర్చడానికి అవకాశం లేదు. సుప్రీంకోర్టు ఆదేశిస్తే తప్ప ఈ విషయంలో మార్పు ఉండదు. అయితే, ఇప్పుడు సుప్రీం కోర్టు మాత్రం దీనికి నిరాకరించింది. పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నెల 23, 29 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయి.

## హజ్ యాత్ర వేళ ...
## మక్కా ప్రవేశంపై సౌదీ అరేబియా ఆంక్షలు



**సౌదీ అరేబియా ఏప్రిల్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హజ్ యాత్ర సీజన్ ప్రారంభమవుతున్న వేళ .... మక్కా నగర ప్రవేశంపై సౌదీ అరేబియా ప్రభుత్వం కీలక ఆంక్షలు విధించింది. (ఏప్రిల్ 13) నుండి అధికారిక అనుమతి పత్రాలు లేని విదేశీయులు, స్థానిక నివాసితులు ఎవరూ మక్కాలోకి ప్రవేశించకూడదని స్పష్టం చేసింది. యాత్రికుల రద్దీని క్రమబద్ధీకరించడం, భద్రతను పర్యవేక్షించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ వెల్లడించింది.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ....**
కేవలం మక్కాలో పని చేసే వర్క్ పర్మిట్ ఉన్నవారు, అక్కడ జారీ చేసిన రెసిడెన్సీ ఐడీ (ఇఖామా) కలిగిన వారు లేదా చెల్లుబాటు అయ్యే హజ్ పర్మిట్ ఉన్నవారిని మాత్రమే నగరంలోకి అనుమతిస్తారు. నిబంధనలను ఉల్లంఘించి వచ్చే వారిని సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్దే నిలిపివేసి వెనక్కి పంపేలా కఠిన చర్యలు చేపట్టారు.

**ఉమ్రా వీసాలపై వచ్చినవారికి 18 వరకు గడువు ....**
మరోవైపు ఉమ్రా వీసాలపై వచ్చిన విదేశీయులకు ఏప్రిల్ 18 వరకు మాత్రమే గడువు విధించారు. ఈ లోపు వారు దేశం విడిచి వెళ్లాల్సి ఉంటుంది. అలాగే ఏప్రిల్ 18 నుండి మే 31 వరకు 'నుసుక్' ప్లాట్‌ఫారమ్ ద్వారా పౌరులు, జీసీసీ దేశాల వారికి ఇచ్చే ఉమ్రా పర్మిట్ల జారీని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఏప్రిల్ 18 తర్వాత కేవలం హజ్ వీసా ఉన్న వారిని మాత్రమే మక్కాలోకి అనుమతించనున్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని సౌదీ ప్రభుత్వం హెచ్చరించింది. పవిత్ర హజ్ యాత్రను ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు యాత్రికులందరూ సహకరించాలని కోరింది.

# బిజినెస్

# బంగారం ధరలు ఢమాల్..

## భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్.
## సెన్సెక్స్ 700 పాయింట్లు నష్టం



భారత స్టాక్ మార్కెట్ సోమవారం భారీగా నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ 700 పాయింట్ల నష్టంతో ముగిసింది. ఉదయం ట్రేడింగ్ భారీ నష్టాలతో ప్రారంభం కాగా.. తర్వాత కొద్దిగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 702.68 పాయింట్ల (0.91 శాతం) నష్టంతో 76,847.57 వద్ద ముగిసింది. ఉదయం సెన్సెక్స్ 75,937.16 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది.ఒక దశలో 1600 పాయింట్ల నష్టంతో 75,868.32 వద్ద కనిష్టాన్ని చేరుకుంది. తర్వాత కోలుకుని 702 పాయింట్ల నష్టంతో ముగిసింది. ఇక నిఫ్టీ కూడా భారీగా పతనమైంది. 207.95 పాయింట్ల నష్టంతో 23,842.65 వద్ద ముగిసింది. హోర్ముజ్ జలసంధి దిగ్బంధం వంటి అంతర్జాతీయ పరిణామాలు, చమురు ధరల పెరుగుదల వంటివి మార్కెట్‌కు భారీ నష్టాలు కలిగించాయి. పీఎస్‌యూ బ్యాంకులు, ఫైనాన్షియల్, బ్యాంకింగ్ స్టాక్స్ వంటివి సెల్లింగ్ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్ వంటి కొన్ని స్టాక్స్ మాత్రమే లాభాల్ని చవిచూశాయి. టీసీఎస్, ఇండిగో, మారుతీ సుజుకీ, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్ సంస్థల స్టాక్స్ నష్టపోయాయి. ఆటో స్టాక్స్ అత్యధిక నష్టాలు చవిచూశాయి. మరోవైపు రూపాయి విలువ పతనమైంది. డాలర్‌తో దాదాపు 56 పైసలు నష్టపోయిన రూపాయి 93.39 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 102 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఒక ఔన్స్ బంగారం ధర 4717 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

ఒక్కసారిగా భారీగా పతనం.. లేటెస్ట్ రేట్లు ఇవే..



**ఇంటర్నెట్ డెస్క్:** గత వారం యూఎస్-ఇరాన్ కాల్పుల విరమణ ప్రకటన తరువాత భారత్‌లో బంగారం, వెండి ధరలు ఓ మోస్తరు స్థాయిలో పెరిగాయి. బంగారం సగటున రూ.2,800ల మేర పెరిగింది. గల్ఫ్‌లో మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగడంతో ఈ వారం ధరలు తీవ్రంగా ప్రభావితం అయ్యే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం (ఏప్రిల్ 13) ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,52,830గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,40,090ల వద్ద కొనసాగుతోంది. కిలో వెండి రూ.2,64,900 పలుకుతోంది. విజయవాడలో కూడా దాదాపు ఇవే రేట్స్ ఉన్నాయి.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర గరిష్ఠంగా రూ.1,53,810ల వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా నగరాల్లో రూ.1,52,830గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,40,990గా, ముంబై, కోల్‌కతా నగరాల్లో రూ.1,40,090ల వద్ద కొనసాగుతోంది. ఇక చెన్నైలో కిలో వెండి ధర రూ.2,64,990గా ఉంది. ముంబైలో రూ.2,59,900ల వద్ద కొనసాగుతోంది. ఇతర నగరాల్లో కూడా వెండి ధర దాదాపు ఇదే రేంజ్‌లో కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) మేలిమి బంగారం ధర 4,677 డాలర్లుగా, ఔన్స్ వెండి ధర 73 డాలర్లుగా ఉంది.

## చైనాపై 50% అదనపు సుంకాలు విధిస్తాం : ట్రంప్ బెదిరింపులు



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి చైనాపై బెదిరింపులకు దిగారు. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు కొనసాగిస్తే చైనాపై 50% వరకు అదనపు సుంకాలు విధిస్తామని ఆయన ప్రకటించారు. ఈ చర్య ద్వారా ఇరాన్ ఆర్థిక వనరులను అడ్డుకోవడం, చైనా వాణిజ్య ఆధిపత్యాన్ని నిరోధించడం అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ చైనా ఇరాన్ నుంచి చమురును ప్రధానంగా కొనుగోలు చేస్తోంది. ఇది ఇరాన్ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికి సహాయపడుతున్నందున ఈ హెచ్చరిక జారీ చేయబడింది. చైనా నుంచి వచ్చే ఉత్పత్తులపై అదనపు పన్నులు విధిస్తానని ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. ఇరాన్‌తో సంబంధాలు కొనసాగితే, ఈ చర్యలను మరింత కఠినతరం చేస్తామని, 50% పన్ను విధిస్తామని ట్రంప్ అన్నారు. ఇరాన్‌తో చైనా చమురు వాణిజ్యాన్ని నిలిపివేసి, దానికి బదులుగా వెనిజులా నుంచి తక్కువ ధరకు ఇంధనాన్ని అందిస్తామని ట్రంప్ హామీ ఇచ్చారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను దుర్వినియోగం చేసి ఇరాన్ ఆయుధాలను నిల్వ చేసుకుంటోందని ట్రంప్ ఆరోపించారు. అమెరికా ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని చైనా రాయబార కార్యాలయం ఒక అధికారిక ప్రకటనలో స్పందించింది. తాము యుద్ధంలో ఏ పక్షానికీ ఆయుధాలు అందించడం లేదని కూడా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.

## మహిళల టీ20 వరల్డ్‌కప్..
# 82 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించిన ఐసీసీ



**దుబాయ్:** ఈ ఏడాది జూన్‌లో మహిళల టీ20 వరల్డ్‌కప్ జరగనున్నది. దీని కోసం ఐసీసీ ప్రైజ్‌మనీ ప్రకటించింది. వరల్డ్‌కప్‌లో విజేతలకు అందజేసే ప్రైజ్‌మనీని రికార్డు స్థాయిలో పెంచేసింది. రెండు నెలల పాటు ఇంగ్లండ్, వేల్స్‌లో జరిగే వరల్డ్‌కప్ కోసం సుమారు 82 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించింది ఐసీసీ. గత ఎడిషన్‌తో పోలిస్తే సుమారు 10 శాతం ప్రైజ్‌మనీ పెంచారు. ఈసారి ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొననున్నాయి. 2024లో కేవలం 10 జట్లు మాత్రమే పాల్గొన్నాయి. జూన్ 12 నుంచి జూలై 5వ తేదీ వరకు ఏడు వేదికల్లో టోర్నీ జరగనున్నది. లార్డ్స్ మైదానంలో ఫైనల్ మ్యాచ్ ఆడుతారు.గత వరల్డ్‌కప్‌లో ప్రైజ్‌మనీ 74 కోట్లు కాగా, ఈసారి 82 కోట్లు ఇవ్వనున్నారు. వరల్డ్‌కప్ విజేతలు ఈసారి 21.8 కోట్ల ప్రైజ్‌మనీ గెలుచుకుంటారు. ఇక రన్నరప్‌కు 10 కోట్లు ఇవ్వనున్నారు. సెమీఫైనల్లోకి ఎంటరైన జట్లకు 6.29 కోట్లు ఇవ్వనున్నారు. ఇక గ్రూపు మ్యాచ్ ఆడిన ప్రతి జట్టుకు 29 లక్షలు ఇవ్వనున్నారు. ప్రతి జట్టుకు కనీసం రెండు కోట్లు దక్కే అవకాశాలు ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో పేర్కొన్నది. జూన్ 12వ తేదీన బర్మింగ్‌హామ్‌లో శ్రీలంక, ఇంగ్లండ్ మధ్య ఫస్ట్ మ్యాచ్ జరుగుతుంది. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇండియా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్తాన్ , స్కాట్‌ల్యాండ్, దక్షిణాఫ్రికా, వెస్ట్ ఇండీస్ కూడా టోర్నీలో ఉన్నాయి. 24 రోజుల్లో మొత్తం 33 మ్యాచ్‌లు ఆడనున్నారు.


# స్పోర్ట్స్

## ఐపీఎల్‌కు ఎన్నికల సెగ..
## ఆ రెండు మ్యాచ్‌ల షెడ్యూల్ మారింది..!




ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌కు మరోసారి ఎన్నికల సెగ తగిలింది. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కారణంగా షెడ్యూల్‌ను ఆలస్యంగా ప్రకటించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి ఈసారి మ్యాచ్ వేదికల్లో మార్పులు చేసింది. మాజీ ఛాంపియన్లు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ వేదికలను మార్చింది. అహ్మదాబాద్‌తో పాటు గుజరాత్‌లోని పలు చోట్ల మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ వెల్లడించింది.భారీ స్కోర్ల మ్యాచ్‌లు, ఉత్కంఠ పోరాటాలతో అలరిస్తున్న పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్ షెడ్యూల్ మారనుంది. ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారిన వేళ.. కీలక మ్యాచ్‌ల వేదికలను మార్చింది బీసీసీఐ. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 26న .. అహ్మదాబాద్ స్టేడియంలో గుజరాత్ టైటన్స్ చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడాలి.అయితే.. గుజరాత్ వ్యాప్తంగా అదే రోజున మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున.. వేదికను చిదంబరం స్టేడియానికి మార్చింది బీసీసీఐ. చెపాక్ వేదికగా మధ్యాహ్నం 3:30 గంటలకు గుజరాత్, చెన్నై మ్యాచ్ జరుగనుంది. అలానే మే 21న చెన్నై సొంత మైదానంలో ఇరుజట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు తరలించారు.

# కొత్త వివాదంలో చిక్కుకున్న యుజ్వేంద్ర చాహల్



టీమిండియా లెగ్ స్పిన్నర్, ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2026లో ఆడుతున్న యుజ్వేంద్ర చాహల్ ఓ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. బోల్డ్ నటిగా పేరు తెచ్చుకున్న తానియా ఛటర్జీ.. చాహల్ తనకు ఇన్‌స్టాగ్రామ్‌లో పర్సనల్ మెసేజ్ పంపాడంటూ సంచలన ఆరోపణలు చేసింది. దీనికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆమె తన ఫోన్‌ను మీడియా ప్రతినిధులకు చూపిస్తూ.. చాహల్ తన ఫోటోకు స్పందిస్తూ .."ఆఫ్ క్యూట్ హో" (మీరు చాలా క్యూట్‌గా ఉన్నారు) అని మెసేజ్ చేసినట్లు పేర్కొంది. ఉల్లు, గంది బాత్ వంటి ఓటీటీ సిరీస్‌ల ద్వారా పాపులర్ అయిన తానియా ఛటర్జీ.. ఈ విషయాన్ని కెమెరాల ముందు బయటపెట్టారు. చాహల్ పంపిన మెసేజ్ ను తాను చాలా ఆలస్యంగా చూశానని.. అందుకే చాహల్‌కు రిప్లై ఇవ్వలేదని తానియా వివరించారు. ఈ సమయంలో కెమెరామెన్లు ఆమెను ఆటపట్టిస్తుండగా.. తానియా సిగ్గుపడుతూ కనిపించారు. అయితే ఈ ఆరోపణలపై యుజ్వేంద్ర చాహల్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు.ఈ వార్త బయటకు రాగానే నెటిజన్ల రెండు వర్గాలుగా విడిపోయి కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కొందరు యుజ్వేంద్ర చాహల్ ప్రవర్తనను తప్పుబడుతూ విమర్శలు గుప్పిస్తుంటే.. మరికొందరు మాత్రం ఇది కేవలం పబ్లిసిటీ కోసమే చేస్తున్న చౌకబారు పని అని కొట్టిపారేస్తున్నారు. ప్రస్తుతం ఏఐ కాలంలో ఇలాంటి ఫేక్ చాట్‌లు సృష్టించడం పెద్ద కష్టమేమీ కాదని.. వార్తల్లో నిలవడానికి నటి ఇలాంటి పనులు చేస్తోందని చాహల్ అభిమానులు మండిపడుతున్నారు. గతంలో ధనశ్రీ వర్మతో విడిపోయిన తర్వాత యుజ్వేంద్ర చాహల్ వ్యక్తిగత జీవితం తరచూ వార్తల్లో నిలుస్తూనే ఉంది.వ్యక్తిగత జీవితంలో వివాదాలు ఉన్నప్పటికీ.. మైదానంలో యుజ్వేంద్ర చాహల్ పంజాబ్ కింగ్స్ తరఫున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక వికెట్లు(224) తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించిన యుజ్వేంద్ర చాహల్‌ను పంజాబ్ కింగ్స్ రూ.18 కోట్లకు రీటైన్ చేసుకుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో పంజాబ్ జట్టు ఈ సీజన్లో అద్భుతంగా రాణిస్తూ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. తన తదుపరి మ్యాచ్‌లో భాగంగా ఏప్రిల్ 16న వాంఖడే స్టేడియంలో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్టుతో తలపడనుంది.